

# పతివ్రత

శేషాద్రి వార్తాపత్రికా కార్యాలయంలో జేరినప్పటినుంచీ చాలా సంతోషంగా వుంటుండేవాడు. ఈ కొత్త నౌకరీ తో బాటు పెళ్లికూడా అయింది. అందుచే ఒక విధమైన గర్వంతో కులుకుతూ, సంతోషం పట్టలేక పోతుండేవాడు.

రోజులు గడుస్తున్నకొద్దీ అతనికి పని ఎక్కువ కాసాగింది. అందుచే భర్త తన్ను లెక్క చేయడం లేదని అపోహపడింది జానికి. అసలు చిన్నప్పటినుంచీ. ఆమెలో ఒకవిధమైన అహంభావం వుంది. తల్లి చనిపోయినప్పటినుండీ చిన్నపిల్లలైన తన చెల్లెళ్లనీ, తమ్ముళ్లనీ సంరక్షించే భారం ఆమె మీదపడింది. అది ఆమెకి చాలా కష్టమనిపించింది. అందుచే వాళ్ల మీద విసుక్కుంటూ, అస్తమానం వాళ్లని తిడుతూ వుండేది. ఈ విధంగా ఆమెలో మానసిక వ్యథ ఎక్కువయింది. దీనికితోడు ఎప్పుడైతే శేషాద్రి తన్ను సరిగా చూడటం లేదని అపోహపడిందో, అప్పటినుండీ భర్తయందూ, తన పిల్లలయందూ మాటి మాటికీ తప్పులుపట్టి ఆక్షేపించడం మొదలిడింది. ఆమెచెల్లెళ్లు, తమ్ముళ్లు ఇప్పుడు వాళ్ల మేనత్తవద్ద ఉంటున్నారు. నిజంగా శేషాద్రి సంసారంకోసం చాలా కష్టపడుతున్నాడు. అందుచే తనభార్యని సరిగ్గా చూడటం లేదనే భావం అతనిలో ఇంతవరకూ కలుగలేదు. జానికి అస్తమానం ఏవో తప్పులు పట్టి ఎత్తిపొడుస్తుంటే, అది ఇంకోవిధంగా పరిణమించేది. ఆమె ఎంతలా విసిగిస్తోందో, అతను అంతలా ఆఫీసును వదలిరాలేక పోతుండేవాడు. అందుచే అతను మనశ్శాంతికోసం సాధ్యమైనంతవరకూ ఇంటి నుండి దూరంగా వుండడానికి ప్రయత్నించేవాడు. అసలు శేషాద్రి శాంతిప్రియుడు. అతనికి ఇంటిగొడవలంటే చాలా అసహ్యం. అతను తన పిల్లలకోసం మాత్రమే అంతలా తాపత్రయ పడుతుండేవాడు.

ఆడవాళ్లనోటికి కళ్లెం లేదు. ఒక్కసారి గనుక వాళ్లనలా ఉండనిచ్చామా ఇంక వాళ్లనాపడానికి యెవరిశక్యంగాదు. పెళ్లిఅయిన మొదటిరోజుల్లో శేషాద్రి భార్యయందు ప్రేమగా ఉండడానికి ప్రయత్నించేవాడు. కావలసిన వస్తువులు అవీ ఇవీ కొనిపెట్టేవాడు. సినిమాలకీ, స్నేహితుల ఇళ్లకీ తీసుకెళ్లేవాడు. ఇన్ని చేసినా ఆమెకి అతనిమీద మంచిభావం ఏమీ ఏర్పడలేదు. మాటి మాటికీ ఏదో ఒకటి ఫిర్యాదు చేసేది. ఇదంతా తన పెళ్లివల్లే అనుకునేది. దీనికి సాయం, ఇద్దరుపిల్లలు పుట్టడంతో ఆమె మానసిక ప్రకృతి బాగా మూర్ఖపు పట్టులోకి దిగింది.

ఏరోజైనా శేషాద్రి ఆఫీసునుండి ఇంటికి త్వరగావస్తే, పిల్లల్ని ఎక్కడికైనా తీసుకెళ్లమని పట్టుపట్టి వేపుకు తినేది. ఆఫీసులో రోజల్లాపనిచేసి, అలసిపోయానని చెప్పినాసరే, ఆమె చెప్పినట్లుచేసేదాకా ఊరుకొనేదిగాదు.

ఒక్కొక్కప్పుడు ఏ కారణం లేకుండానే ఇట్టే కోపం వచ్చేదామెకి. ఆసమయంలో ఆమెను చూసీ చూడనట్లు ఊరుకొంటే ఏదో జబ్బుగా వున్నట్లు నటించేది. వెంటనే నౌఖర్లని పిలిచి పిల్లల్ని ఊరుకోబెట్టమని, ఆమె కెవరూ దిక్కు లేనట్లు ముక్కుతూ, మూలుగుతూ పడుక్కునేది. నిజంగా శేషాద్రికి భార్య అంటే ఎక్కువ ప్రేమ. ఆమె ఎంత గయ్యాళితనంగా ప్రవర్తించి, ఎన్ని తప్పులు చేసినాసరే, అన్నిటినీ మరచిపోయేవాడు. ఆమె నిజంగా బాధపడు

రచన:
"అంగీరస"

తోందని తెలిసి, మిక్కిలి ఆత్రంతో డాక్టరుని పిలిచి చూపెట్టేవాడు. రానురాను ఆమె చేసేదంతా నటన అని గ్రహించాడు. తన్నా విధంగా అవమాన పరుస్తోందని తలచసాగాడు. ఇటుపైన మళ్ళీ అలాజబ్బు వచ్చినట్లు పడుకొంటే ఏమీ ఎరగనట్లు మాట్లాడ ఊరుకోవడమే దానికి తగినమందని గ్రహించాడు.

ఇంకో విషయం కూడా వుంది. మొట్ట మొదట్లో శేషాద్రి జీతంరాగానే బాకీ లన్నీతీర్చమని పూర్తిగా భార్య చేతి కిచ్చేవాడు. కొదిని, అతని కవసరం వచ్చినప్పుడు డబ్బు అడిగితేఆమె విసుక్కునేది. ఇది చాలాఆశ్చర్యం వేసిం దతనికి. అందుచే మాటా, మాటా పట్టింపువచ్చేది. అప్పుడు,వాళ్ళిద్దరికీ మాట పట్టింపు లేకుండా, దెబ్బలాట రాకుండా ఉండడానికై సరిగ్గా ఎవరి కెంతఇవ్వాలో, అంత డబ్బుమాత్రమే ఆమె చేతికిస్తూ వచ్చాడు. అందుచే ఆమెకి మరింత బాధ కలిగేది. అయినా మిగిలిన డబ్బు అతనివద్ద ఉండంచేత, శేషాద్రి ఏమీలెక్క చేసేవాడు గాదు. ఆఫీసులో ఆలస్యంగా పనిచేసి, సరిగ్గా భోజనంచేసి పడుక్కునే వేళ ఇంటికి రావడం శేషాద్రి, జానకిల మధ్య వివాదానికి మరికొంత హేతువయింది. కొన్ని కొన్ని సమయాల్లో తను ఆఫీసులో ఆలస్యంగా పని చేయవలసివస్తుందనీ, అందుచే మాటిమాటికీ, తన్నిలా విసిగించి మాటలాడడంవల్ల ఏమీ లాభంలేదనీ ఆమెకి నచ్చ జెప్పడానికి ప్రయత్నించేవాడు.

అంత క్రితంరోజు సాయంకాలం ఇంటికి ఆలస్యంగా వచ్చినందుకు, మర్నాడు ఉదయాన్నే పెద్ద తుఫాను లేవదీసింది జానకి. ఆమె అతన్ని ఎంతలా వేధించుకు తిందంటే, శేషాద్రి తక్షణం మాట్లాడకుండా బట్టలు వేసుకొని, భోజనం చేయకుండానే ఆఫీసు వేళకి ముందుగానే వెళ్లిపోయాడు.

అతని అదృష్టవశాత్తూ, ఆ ఇంటిలో, రామమ్మ అనే వంటమనిషి వుంది. ఆమె



బాగా వయసు మళ్ళిన అనుభవజ్ఞురాలు. ఇంటిలో ఎంత గందరగోళం జరిగినా సరే తన పనిని మాత్రం యథాప్రకారం చేసుకుపోయేది. ఆమె వంటపని అయ్యాక పిల్లల్ని జాగ్రత్తగా చూస్తూ వుండేది. ఈమె మీద ఆధారపడితే తనకి భోజనం తప్పక పంపుతుందని శేషాద్రికి తెలుసు.

అందుచే ప్రత్యేకం ఆ రోజున ఇంటికి వెళ్ళి భోజనం తీసుకురమ్మని ఆఫీసునౌఖరిని పంపాడు. వాడు తిన్నగా దొడ్డిదోవని వంటగది దగ్గరికి వెళుతున్నాడు. జానికి వాడిని మేడమీదనుండి చూసి పైకిరమ్మని పిలిచింది. వాడువెళ్ళగానే "ఆయనకి ఆఫీసు పనంటే చాలాఇష్టం. కనుక, ఈ బెడ్డింగు తీసుకెళ్ళి, ఇటుపైన అక్కడేతిని, అక్కడే పడుకొంటుండమని చెప్పు" అంది. నౌఖరు దానికి వప్పుకోలేదు. కాని, ఆమె ఇదివరకే ఒక జంబుఖానా, దుప్పటి, తలగడా ఇవన్నీ చుట్టచుట్టి ఉంచడంవల్ల వాటిని తప్పకుండా తీసుకెళ్ళమని నిర్బంధించింది. ఇంట్లోవున్న నౌకర్లందరికీ శేషాద్రంటే ఎంతో గౌరవం. అందుచే వాళ్ళకి అతని మీద చాలా జాలివేసింది. బెడ్డింగు తీసుకెళ్ళక పోతే ఏమి ప్రమాదం వస్తుందో అని ఆ నౌఖరు దాన్నికూడా తీసుకొని వెళ్ళిపోయాడు.

నౌఖరు బెడ్డింగు నెత్తిమీద పెట్టుకొని వెళ్ళే సరికి ఆఫీసులోని తక్కినగుమాస్తాలంతా ఆశ్చర్యపోయారు. శేషాద్రికూడా ఏమి జరిగిందో తెలియక వాడేం చెబుతాడో అని చూస్తున్నాడు. అంతా విన్నాక తనుచేసిన తెలివితక్కువపని తెలుసుకొని మళ్ళీ ఆ బెడ్డింగుని ఇంటికితీసుకు పొమ్మని నౌఖరుతో చెప్పాడు. కాని ఆఫీసు టైము అయ్యేదాకా ఇక్కడే ఉండనివ్వమని నౌఖరు బ్రతిమాలాడు. శేషాద్రిఅంతా తెలుసుకొని మాట్లాడ కూరుకొన్నాడు. నౌఖరు వెళ్ళిపోగానే రామమ్మని పిలిచి తనకి తెలియకుండా శేషాద్రికి భోజనం ఎందుకు పంపారని కేకలు వేసింది జానికి. దానిమీద రామమ్మకీ, ఆమెకీ మాటామాటావచ్చింది. ఇంతలో ఆరేళ్ళకుర్రవాడు బుచ్చిబాబు వాళ్ళిద్దరి మధ్యావచ్చి, చాక్లేటు పెట్టమని తల్లిదగ్గరికి వెళ్ళాడు. జానికి వాడిని చాలా సార్లు ప్రక్కకి తోసేసింది. వాడు చాక్లేటు కోసంఏడవడం ప్రారంభించాడు. ఆమెకి వళ్ళుమండి కోపంతో వాడిని కర్రపుచ్చుకొని నాలుగుదెబ్బలు కొట్టింది. వాడు బాధతో ఏడుస్తూ వంటగదిలోవున్న రామమ్మ వద్దకి వెళ్ళిపోయాడు. రామమ్మ చాలా ఉత్తమురాలు. యజమానురాలియందు చాలా గౌరవం. ఆమెచెప్పిన పనులన్నిటినీ కూడా సాధ్యమైనంత త్వరలో పూర్తిచేసేది. ఆమె ఎన్నిమాటలన్నా పల్లెత్తు మాటకూడా అనకుండా శాంతంగా వూరుకొనేది. యజమానురాలు కోపంగా వున్నప్పుడు ఏదో విధంగా ఆమె కోపాన్ని తగ్గించేది. కాని, ఇప్పుడా కుర్రవాడిని కోపంతో అలా కొట్టగానే ఆమె మనస్సు చివుక్కుమంది. వెంటనే ధైర్యంచేసి, జానకితో "మీకోపాన్నంతా చంటిపిల్లాడి మీద చూపెట్టడం చాలాపాపం" అంది ఆఖరికి రామమ్మ. అది విని జానికి చర్రుమంటూ లేచింది. "నాయింట్లో వుంటూపైగా నన్నే మాటలంటున్నావా? తక్షణం ఈ ఇంట్లోంచి వెళ్ళిపో!" అంటూగట్టిగా అరచింది. కుర్రాళ్ళనిద్దర్ని తీసుకొని రామమ్మ వంటగదిలోనికి వెళ్ళిపోయింది. జానకి ఇంక ఆ ఇంటిలో ఉండడం భరించలేక ప్రక్కవాళ్లింటికి వెళ్ళిపోయింది.

రామమ్మ ఒక్కసారి చలించిపోయి, కళ్ళ నీళ్లు పెట్టుకొని వంటపనిలోనికి దిగింది. చంటిపిల్లాడు బొమ్మలతో ఆడుకొంటున్నాడు. బుచ్చిబాబు నెమ్మదిగా లేచి అవతలకి వెళ్లాడు. తల్లి కొట్టిన దెబ్బలు మరచి, వీధిలోనికి వెళ్ళి తక్కిన చిన్న పిల్లలతో ఆడుకొంటున్నాడేమోనని రామమ్మ అనుకొంది. వంట తయారు చేసింది. ఆఫీసునౌఖరుమళ్ళీ శేషాద్రికి మధ్యాహ్నం భోజనం తీసుకెళ్లడానికి వచ్చినప్పుడు ఇల్లంతా ప్రశాంతంగా నిశ్శబ్దంగా వుంది. రామమ్మ చంటిపిల్లాడికి ఓ మెతుకు నాకించి వాడిని నిద్రబుచ్చింది. పొయ్యి వెలిగించి, వంట వండి నట్లగపడకుండా, వంట ఇల్లంతా శుభ్రం చేసింది. తన్ను ఇంట్లోంచి వెళ్ళిపొమ్మని యజమానురాలు చెప్పింది. అందుచే మాటప్రకారం నిజంగా వెళ్ళిపోయిందని ఆమె అనుకొనేటట్లుగా రామమ్మ ఇల్లంతా చక్కబెట్టింది.

జానకి మళ్ళీ తిరిగివచ్చి చూసే సరికి ఇల్లంతా నిశ్శబ్దంగా వుంది. రామమ్మ భోజనానికి పిలవలేదు. వంటింట్లోకి వెళ్ళి చూసింది. రామమ్మ గాఢంగా నిద్రబోతోంది. ఆమెకి కోపం ఎక్కువ అవసాగింది. ఈలోపుగా చంటిపిల్లాడు లేచి "అమ్మా" అంటూ పిలచాడు. "ఊరుకో! వెధవాయ్!" అంటూ గట్టిగా కసిరింది. వాడు ఏడ్వసాగాడు. ఆమెకి విసిగెత్తి ఒక్క చెంపకాయ వేసింది. దాంతో వాడు మరీ గట్టిగా గోల చేస్తూ ఏడ్వసాగాడు. ఈ ఏడుపు విని రామమ్మ ఉలికి పడిలేచి కుర్రాడున్న మంచం వద్దకి వెళ్ళింది. "చంటి పిల్లాడిని అలా కొట్టడానికి మీకు చేతు లెలా వచ్చాయమ్మా" అంది గట్టిగా. జానకి ఒక్కసారి నాలుగువైపులా చూచి, వంట వండినట్లు ఎక్కడా ఆనవాళ్లు లేకపోవడంవల్ల తిన్నగా మేడమీది గదిలోనికి పోయి లోపల గొళ్లెం పెట్టుకొంది. తరువాత రామమ్మకి జాలివేసి భోజనం పైకి తీసుకెళ్లింది.

మధ్యాహ్నం అయింది. బుచ్చిబాబు జాడ ఎక్కడా లేదు. రామమ్మకి కంగారెత్తి, వీధిలోకి వెళ్లి ఇరుగు పొరుగు వాళ్లని అడిగింది. కాని, ఎవ్వరూ ఎరగమన్నారు. ఈ సంగతి జానకితో చెప్పాలి. ఎంతపని జరిగింది? అహంభావంతో చీటికి మాటికీ దెప్పిపొడుస్తూ, నానాకష్టాలు పెట్టిన జానకి, ఒక్కసారి గుండె బ్రద్దలయి ఏడుస్తున్న


**SPLENDID SELECTION**
MADE IN FAMOUS SWISS FACTORIES
EACH GTD. FIVE YEARS

NO-81

Size 7¼"
5 JEWELS CHROME 30/- ROLLED GOLD 33/-
7 JEWELS CHROME 35/- SUPERIOR 38/-
15 JEWELS " 44/- ROLLED GOLD 48/-

NO-82

Size 7¼"
5 JEWELS CHROME 28/- ROLLED GOLD 33/-
7 JEWELS CHRME 33/- SUPERIOR 35/-
15 JEWELS " 42/- ROLLED GOLD 45/-

NO-83

Size 12"
FULLY JEWELLED 19/- SUPERIOR 21/-
WITH RADIUM 21/- CENTRE SECOND 23/-
SPECIAL HIGH CLASS MACHINE 27/-

No 84

Size 8¼"
5 JEWELS CHROME 26/- ROLLED GOLD 32/-
7 JEWELS CHROME 32/- ROLLED GOLD 36/-
15 JEWELS " 48/ ROLLED GOLD 58/-

NO-85

Size 6¼"
5 JEWELS CHROME 22/- SUPERIOR 25/-
5 " ROLLED GOLD 30/- SUPIRIOR 33/-
15 " CHROME - 45/- ROLLED GOLD 55/-
TIME PIECE - 20/- SUPERIOR 25/-
POCKET WATCH 12/- SUPERIOR 15/-
Postage extra Free on order for two

**H. DAVID & CO.**
POST BOX NO 11424 CALCUTTA

తల్లిగా మారిపోయింది. ఈ వార్త వినగానే ఏకధాటిగా ఏడుస్తూ కూర్చొంది. ఎంత ఓదార్చినా లాభం లేకపోయింది. తన్ను తానే నిందించుకుంది. శేషాద్రి మామూలు కన్న కొంచెం త్వరగా ఇంటికొచ్చి చూసేసరికి ఇల్లంతా పెద్ద గోలగా వుంది. భార్య ఏడుస్తోంది. నౌఖర్లు, ఇరుగు పొరుగు వాళ్లు కంగారుగా ఇటూఅటూ పరిగెడుతున్నారు. ఈ గోల, హడావిడి అంతా ఏమిటని అడిగాడు. అతను ఆరోజు ఉదయం ఇంటినుండి వెళ్లిన తరువాత జరిగిందంతా చెప్పారు. అది విని శేషాద్రి మిక్కిలి వ్యథ చెంది, భార్యతో కూడా మాట్లాడ్డానికి ఇష్టపడ లేదు. ఈ కష్టాలన్నిటికీ ఆమే కారణం. అప్పటికి చీకటి పడుతూ వుంది. కుర్రాడి గురించి ఆతురత ఎక్కువవుతోంది. బుచ్చిబాబు ఎక్కడికి వెళ్ళాడో అతనికి తెలియదు. అయినా తప్పకుండా వెళ్లి వెధకాలి. అతనూ, కొంతమంది ఇరుగు పొరుగు వాళ్లు, లాంతర్లు పట్టుకొని వెళ్లి వెదికారు. కాని పిల్లాడి జాడ ఎక్కడా లేదు. ఇంక వెనక్కివచ్చి, కొంచెం విశ్రాంతి తీసుకోమని, కూడా వున్నవాళ్లు ఎన్నోసార్లు చెప్పారు. కాని కుర్రవాడు లేకుండా వెనక్కి తిరిగి రానన్నాడు. ఇటువంటి సమయంలో కూడా, శేషాద్రి వచ్చి, తనతో మాటలాడకపోవడం, జానకికి మరొక గట్టి దెబ్బతగిలినట్లయింది. ఆమె గట్టిగా ఏడుస్తూ, తన ప్రవర్తననీ, నోటి దురుసుతనాన్నీ, అనేకసార్లు నిందించుకొంది. తాను అలా అవడానికి కారణం ఏమిటని తన్ను తానే ప్రశ్నించుకుంది. ఈ స్థితిలో జానకిని చూసేసరికి రామమ్మకి జాలివేసింది. ఏడ్వడం మానివేయమని ప్రార్థించింది. కుర్రాడు ఇంకా కనబడలేందీ అలా ఏడవడం చాలా తప్పని చెప్పింది. ఎంత చెప్పినా వినక, అన్నం మానివేసి, అల్లాగే ఏడుస్తూ, కూర్చొంది. తను కొట్టిన దెబ్బలకి, బుచ్చిబాబు అంతలా బాధపడి, ఇల్లు విడచి, వెళ్ళిపోతాడని, ఆమె కలలో గూడా అనుకోలేదు. కోపంతో కుర్రాడిని కొడుతున్నప్పుడు, తానేమి చేస్తోందో కూడా, ఆమెకి తెలియలేదు. ఈ మూడేళ్ళనుండీ జానకిలో కొద్ది కొద్దిగా మార్పు కలుగుతున్నట్లు, శేషాద్రి కనిపెట్టగలిగాడు. పెళ్ళి అయిన కొత్త రోజుల్లో, అతను చాలా నిరాశ చెందాడు. కాని అతను చాలా ఓర్పుగల మనిషి. తన ప్రాణం కన్న ఎక్కువగా ప్రేమిస్తున్న ఆ ఇద్దరు పిల్లలే అతనికి సర్వస్వమూను. కుర్రాడు ఇంట్లోంచి వెళ్లి పోవడానికి తల్లే కారణమని తెలిసి, అతనికి ఆమె మీద పట్టరాని కోపం వచ్చింది. ఆ రాత్రి వెదకటానికి వెళ్ళేముందు, కాఫీహోటల్లో కొద్దిగా ఫలహారం చేశాడు. లాంతరు చేతిలో పైకెత్తి పట్టుకొని, చెట్లకింద, సైకు కాలవల్లోనూ, సందు గొందుల్లోనూ, అంతా జాగ్రత్తగా వెదికాడు. కాని ఎక్కడా జాడ కనిపించలేదు. కటిక చీకటికి సాయం, నాలుగు వైపులనుంచీ గాలి హోరుమంటూ వీస్తోంది. అతని గుండె మామూలుకన్న ఎక్కువ వేగంగా కొట్టుకో సాగింది. అర్థరాత్రి సమయంలో, భయంగొలిపే ఆ పరిసర ప్రాంతాల్లో, కుర్రాడిని వెదకడానికి నిజంగా అతనికి కొంచెం భయం వేసింది. ఎల్లాగైనా బుచ్చిబాబుని వెదకాలనే ఆతురత, పట్టుదల ఎక్కువయింది. కుర్రాడు అటువంటి భయంకరమైన పరిసరాల్లో ఎక్కడా కనిపించనందుకు అతనికి కొంత ఊరట కలిగింది. అందుచే ఎక్కడో మరొకచోట బ్రతికి వుంటాడనే ఆశ అతనిలో పొడసూపింది. తెల్లవారేదాకా వెదికాడు. కాని ఎక్కడా కనబడలేదు. అందుచే మళ్లీ ఇంటికొచ్చి, ముఖంకడుక్కొని, బట్టలుమార్చి, ఆరోజంతా ఆఫీసుకి సెలవు పెట్టి మళ్లీ వెదకడం ప్రారంభించాడు. భార్యని చూడ్డానికి నిరాకరించాడు. ఆమె అంతలా బాధపడుతుందని శేషాద్రి ఎప్పుడూ తలచలేదు. జానకి, అన్నం తినకుండా, గదిలో, లోపల గడియవేసుకొని, ఆ రాత్రంతా ఏడుస్తూ కూర్చుందని శేషాద్రికి తెలియదు. బలవంతంమీద, వెదకడానికి సత్తువగా ఉండేందుకు, శేషాద్రి కొద్దిగా ఎంగిలిపడ్డాడు. టాక్సీగాని, సైకిలుగాని లేకుండానే బుచ్చిబాబుని వెదకడానికి బయలుదేరాడు. ఒక రోడ్డు వెంబడిపోతున్నాడు. కూలీలు చద్దిమూటలు పట్టుకొని పనిలోనికి పోతున్నారు. ఎరిగున్నవాళ్లు, బుచ్చిబాబు విషయమై, శేషాద్రిని ప్రశ్నించారు. కాని అతను మాట్లాడకుండా, తలతిప్పుతూ, నడిచిపోతున్నాడు. అతనికళ్లు, చెవులు, చాలా తీక్షణంగా వెదుకుతున్నాయి. ఎన్నో మైళ్లునడిచినట్లు అతనికి గుర్తేలేదు. అందుచే ఇంక నడవడానికి ఓపిక లేక, అలసిపోయి, ఒక పెద్దగేటువద్ద కూర్చుండి పోయాడు. హఠాత్తుగా చిన్నపిల్లలు, ఆడుకొంటూ, నవ్వుతూ, కేరింతాలు కొడుతున్నట్లు అతనికి వినబడింది. కలగంటున్నాడేమోనని, ఒక్కసారి కళ్లు నలుపుకొన్నాడు. కాని మళ్లీ యధాప్రకారం వినబడుతోంది. అది నిజమే! కాని అతను ఎక్కడున్నాడో తెలుసుకోలేకపోయాడు. అతను ప్రస్తుతం ఒక అనాధ శరణాలయం గేటువద్ద ఉన్నాడని అతనికి గుర్తేలేదు. లోపలికి వెళ్లి ఆపిల్లల్ని చూడాలనిపించింది. కొడుకు తప్పిపోవడం అతనికి తీరనినష్టంకలిగినట్లయింది. అందుకు అతను ఎక్కువగా బాధపడి కళ్లనీళ్లు పెట్టుకున్నాడు. నెమ్మదిగాతేచి లోపలికి వెళ్లిచూశాడు. లోపలికిదారి చిన్నగా వుంది. పిల్లలగొంతుకలు కూడా స్వచ్ఛంగా వినబడుతున్నాయి. అతను ఇంకా ఆశతో లోపలికి వెళ్లాడు. ఆశ్చర్యం! తక్కిన పిల్లలతో, కేరింతాలు కొడుతూ, నవ్వుతూ, నిశ్చింతగా ఆడుకొంటున్న బుచ్చిబాబుని చూశాడు. "బుచ్చిబాబూ!" అని కేక వేశాడు. అదివిని బుచ్చిబాబు ఒక్క పరుగున తండ్రి వద్దకివచ్చి, అతన్ని కౌగలించుకున్నాడు. కుర్రాడిని హృదయానికి హత్తుకొని, సంతోషబాష్పాలు రాల్చాడు. తక్కిన పిల్లలంతా నిర్ఘాంతపోయి చూస్తున్నారు.

ఆ చిన్నపిల్లలికి, అక్కడనుండి పారిపోవాలో, ఆడుకోవాలో, లేక ఇంతవరకూ ఎప్పుడూ చూడనటువంటి ఆ దృశ్యాన్ని చూస్తూ నిలబడాలో, అర్థం గాలేదు. వాళ్లు అల్లాగే చూస్తూ నిలబడ్డారు. ఇంతలో ఉన్నట్టుండి చిన్న గడబిడ బయలుదేరింది. శరణాలయ అధికారిణి అక్కడికి వచ్చి, కుర్రాళ్లని నాలుగు కేకలు వేసి, వాళ్ళని చెదరగొట్టి పంపివేసింది. ఆమె తిన్నగా బుచ్చిబాబు వద్దకు వెళ్లి, తండ్రి దగ్గరనుంచి ఇవతలకి లాగి "మీ రెవరు?" అంటూ శేషాద్రిని ప్రశ్నించింది.

"అమ్మా! వీడు నాకొడుకు! నేను వీనిని తీసుకు పోవచ్చునా?" అన్నాడు.

"మీ కొడుకు అవునో, కాదో నాకేం తెలుసు?" అంది గట్టిగా. "ఈ పిల్లాడిని మీరు ఎత్తుకు పోవడానికి వచ్చినట్లున్నారు. అట్టేమాట్లాడితే పోలీసులనుకూడా పిలవవలసి వస్తుంది."

"లేదండీ! లేదు! నన్ను నమ్మండి," అని బ్రతిమాలాడు.

"నిజం అయితే ఈ పిల్లాడు ఇక్కడికెల్లా వచ్చాడు," అంది ఆమె.

"ఆ పిల్లాడినే అడగండి," అన్నాడు.

ఆ పిల్లాడిని ఎప్పుడూ చూసినట్లు అగుపడకపోవడంవల్ల ఆమెకి అతని మాటలయందు కొంత నమ్మకం కలిగింది. అయినా, అది అవునో, కాదో నిర్ధారణచేయదలచింది. తక్షణం తక్కిన పిల్లలందరినీ పిలచి హాజరు తీసుకొంది. బుచ్చిబాబు అక్కడివాడు కాదని రూఢి అయింది. అయితే, ఇక్కడికెల్లావచ్చాడు? ఆమె శరణాలయంలోని తక్కినవాళ్లని అడిగింది. కాని, వాళ్లు మాకేం తెలియదన్నారు. అది చాలా వింతగాతోచింది. అనవసరంగా కాలం

వ్యర్థబుచ్చేకన్న, తిన్నగా ఆ పిల్లాడినే అడిగితే తెలిసిపోతుందని అనుకొంది.

బుచ్చిబాబు, తండ్రివద్దకి వెళ్లి చిన్నపిల్లల్లా, నవ్వుతూ, తనకథంతా చెప్పాడు. తల్లి కొట్టడంవల్ల ఇంట్లోంచిపారిపోయి వచ్చానని చెప్పాడు. శరణాలయ అధికారిణి అవునో, కాదో అని చొక్కా పైకెత్తి చూసింది. వంటిమీద ఎర్రగా కందిపోయిన దెబ్బలు ఇంకావున్నాయి. అప్పుడు తిన్నగా బజారులోకిపోయి ఒక గోడవద్ద ఏడుస్తూ కూర్చున్నాడట. ఇంతలో ఒక దుకాణం ఎదురుగుండా పెద్దలారీ ఆగివుండటం చూశాడట. అప్పట్లో అందులో ఎవ్వరూ లేరు. దానినిండా ఏవో పెకేజీలు, కూరగాయలు మొదలైనవి ఉన్నాయట. నెమ్మదిగా డ్రైవరు కూర్చునే సీటుమీద నుంచి పైకి ఎగ్రాకి. లారీలో ప్రవేశించి ఆ సామానుల మధ్య కూర్చున్నాడట. తక్షణం నిద్రపోవడంవల్ల తరువాత ఏంజరిగిందో తెలియలేదట. ఇంతలో లారీ ఒక్కసారి ఆగడంవల్ల తెలివివచ్చిందట. అప్పుడు చాలామంది పిల్లలు లారీని చుట్టుముట్టి, లోపలికి కొంతమంది ఎక్కారట. పెద్దవాళ్లు పెద్దవస్తువులు, చిన్నవాళ్లు, చిన్నవి క్రిందకిదింపి మోసుకు పోతున్నారట. వాడుకూడా లేచి, వస్తువులు దింపడంలో, వాళ్లకి సహాయంచేసి తరువాత వాళ్ల వెంబడే వెళ్లిపోయాడట. ఆపిల్లల కేరింతాలలో, ఆటలలో తన కష్టాలన్నీ మరచిపోయాడట.

బుచ్చిబాబు చెప్పిన ఈ కథంతావిని తండ్రి ఏడ్వసాగాడు. కుర్రాడికి అంత బాధ కలిగించడానికి ఎంతక్రూరంగా శిక్షించి వుంటుందో తనభార్య అనుకొన్నాడు. బుచ్చిబాబు చెప్పిందంతా విని తృప్తిచెంది, వాడిని తండ్రికి వప్పగిస్తూ, ఇకముందు వానిగురించి చాలా జాగ్రత్త తీసుకోమని చెప్పి, వెళ్లిపోయింది శరణాలయ అధికారిణి. పట్టరాని సంతోషంతో కుర్రాడిని ఎత్తుకుని, ఇంటికి బయలుదేరాడు. దోవపొడుగునా ఆ శరణాలయంలో తను ఎట్లా గడిపిందీ, అక్కడిపిల్లలు ఎట్లావున్నదీ మొదలైన సంగతులన్నీ తండ్రికి చెప్పాడు బుచ్చిబాబు.

పాపం! బుచ్చిబాబు కేం తెలుసు. తను చేసిన ఈ పనివల్ల ఇంటివద్ద ఏం జరిగిందో! తండ్రి సంతోషంతో కొడుకుని ముద్దుపెట్టుకొని, ఇంకఎప్పుడూ ఇల్లువదలివెళ్లనని వాడిచే వొట్టు వేయించుకున్నాడు. కొడుకు చేసిన ఈ నేరానికి, తల్లి మళ్లీ కోపంతో కొడుతుందో, లేక మాటలతో వాడి హృదయాన్ని నొప్పిస్తుందో, శేషాద్రికి అర్థంకాలేదు. నెమ్మదిగా దొడ్డిదోవని వంటటింట్లోకివెళ్లి, రామమ్మని నెమ్మదిగా పిలిచాడు.


రామమ్మ అమిత సంతోషంతో తండ్రి కొడుకుల్ని చుట్టుముట్టి, బుచ్చిబాబుని తండ్రివద్దనుంచి తీసుకొని, ఎత్తుకొని వంటి నిండా ముద్దులవర్షం కురిపించింది.

"జానకి ఎల్లాగుంది?" అని శాంతంగా ప్రశ్నించాడు శేషాద్రి. "ఏం! చెప్పను బాబు. నే నెప్పుడూ అటువంటి విచారకరమైన దృశ్యం, చూడలేదు. రాత్రస్తమానూ ఆగదిలో కూర్చొని అబ్బాయిని తలచుకొని ఒకటే ఏడుపు. ఒక్క క్షణం సేపుకూడా ఊరుకోలేదు. నేను చంటిబాబుని ఆమె వద్దకి తీసుకెళ్లడం మీరు చూశారుగదా? ఎంతమార్పు వచ్చిందనుకొన్నారు? చంటబ్బాయిని ఎత్తుకొని సంరక్షణచేసింది. తరువాత అలా ఏడుస్తూనే, తనకొడుకుని ఇంట్లోంచి వెళ్లగొట్టిన పాపాత్మురాలనని, ఎన్నోసార్లు తన్నుతాను నిందించుకొంది. ఆమెని చూడడానికి చాలా జాలివేస్తోంది బాబుగారు" అంది. "దేముడు దయతలచాడు రామమ్మా! మళ్లీమనవాడిని మనకి తిరిగి ఇచ్చాడు. అందుచే ఒకళ్లమీద మనకి కోపం ఎందుకూ?" అంటూ నిట్టూర్పు విడచాడు. "మే మిద్దరంగూడా నిన్నరాత్రి నుంచీ అమిత బాధపడ్డాం. దీనివల్లనైనా ఒక గుణపాఠం నేర్చుకున్నామని నేను తలుస్తున్నాను." అన్నాడు శేషాద్రి.

రామమ్మ కుర్రాడిని ఎత్తుకొని మేడ మీదకి వెళ్లి తలుపుకొట్టింది. "అమ్మగారు! తలుపుతీసి ఓసారి మాడండి ఎవరు వచ్చారో త్వరగా తీయాలి!" అంటూ ఉత్సాహం



**కథానిక:**




"ఎక్కడనుంచి అండీ ఉత్తరం."

"ఆ! మీ పెద్దమ్మగారికి ఎక్కువగా ఉందట!"

"సరే...ఇదా ... ఇంత మాత్రానికే ఆఫీసుపని వదిలేసి వచ్చారన్నమాట..."

"బాగుందే, ఆవిడ నీ కోసం కలవరిస్తోందని, నిన్ను వెంటనే రమ్మనమని ఆయన వ్రాస్తే..."

"ఊఁ...ఎప్పుడూ ఎక్కువగానే ఉందనటమూ..... తేపా వెళ్లటమూ......మళ్ళీ గండం గడచి ఒడ్డున పడ్డదనుకుంటూండటమూను" అంది విసుగ్గా భర్త తెచ్చిన ఉత్తరం చదువుతూ లక్ష్మి.

"సరే...బాగా ఉంది. మరి వెయ్యో... రెండు వేలో, రెండెకరాలో ఆవిడ దగ్గఱి నుంచి వచ్చేటప్పుడు ఈ మాత్రం శ్రమకే." అని ఇంకా ఏమో అనబోతున్న భర్తను ఆపి, పక్క భాగంలో ఉన్న ఇల్లాలు తమ సంభాషణల నెప్పుడూ అత్యంత కుతూహలంతో విన ప్రయత్నిస్తుందనేమాట గుర్తుకు తెచ్చుకొని, లక్ష్మి విసుగుస్వరాన్ని తక్షణం గాద్గదికంగా మార్చి ఇలా అంది.

"డబ్బు..డబ్బు...అంటూ చెప్పెడూను. వెయ్యి అయితేం...రెండు వేలైతేం...ఎవడికి కావాలి? చెట్టులాంటి మనిషే పోతే ఈ వేలూ, పదివేలూ ఎందుకు? నన్ను పెంచి పెద్దజేసింది మా పెద్దమ్మ!" అని ఇంచుమించు ఏడుస్తూ, "మీరు హోటలు భోజనం చేసి ఎలా నెట్టుతారా అనిగాని లేకపోతే నేనే వెళ్లి ఉపచారం చెయ్యాల్సినదాన్ని...పైపెచ్చు....కందిరీగల్లాగా ఈ నలుగురు పిల్లలూను. కాపురానికి వచ్చి పదేళ్లనా్న కాలేదు." అని అంది.

"దబ్బున కానియ్యి పని మరి...శెలవు పెట్టి వచ్చా...సాయంకాలంరైలు దాటితే...మళ్లీ" అని లక్ష్మిపతి గబగబా సామాన్లగదిలోకి వెళ్లాడు.

*        *        *

అతి కష్టంమీద కొంతసేపటికి పెద్దమ్మ లక్ష్మిని గుర్తుపట్టింది. కాని, నోట మాట రాలేదు. లక్ష్మి నలుగురి పిల్లల్ని పక్కన పెట్టుకొని, కన్నీళ్లు ఏకధాటిగా కారుస్తూ రోగిచేతులు నిమురుతోంది. తను కిందటిసారి వచ్చి చూసివెళ్లినప్పుడు రోగిమెడలో నున్న ఆభరణాలు ఇప్పుడు లేవు. చేతుల కొక్కొక్క గాజుమటుకే ఉన్నయ్. వ్యాధిగ్రస్తురాలి యాతనకన్న వీటి ఆజా కీ ముఖ్యమైందిలక్ష్మికి. కొంచెం నిరుత్సాహం కూడా కల్గింది.

ఇంట్లోకి పోయి లోపల నలుమూలలా

---

తో కేక వేసింది. జానకి తలుపు తీసేసరికి శేషాద్రి అక్కడ వున్నాడు. భర్తనీ, కొడుకునీ చూసేసరికి జానికి అపరిమితానందంతో ఇవతలికి వచ్చి, కొడుకుని ఎత్తుకుని, హృదయాని కదుముకొంది. తరువాత, తనుచేసిన తప్పు లన్నింటినీ క్షమించమని భర్తపాదాలమీద వ్రాలింది. ★